జర్నలిస్ట్ సినిమా
కలం .. మా బలం ..
: 149 కాకినాడ శుక్రవారం 23 ఫిబ్రవరి 2018

ఆన్‌లైన్‌లోనే వచ్చే ఎంసెట్ ప్రవేశ పరీక్ష

జేఎన్‌టీయూకే వీసీ వీఎస్ఎస్ కుమార్

కాకినాడ(నివాహ్రవతినిధి) : వచ్చే 2018-19 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఎంసెట్ పరీక్షలను ఆఫ్‌లైన్,ఆన్‌లైన్ పద్ధతుల్లో రెండు విధాలుగా గతంలో నిర్వహించిన పద్ధతికి స్వస్తి చెప్పి వచ్చే ఎంసెట్ ప్రవేశ పరీక్షను ఒకే తరహాలో ఆన్‌లైన్ విధానంలో మాత్రమే నిర్వహించనున్నామని,వర్సిటీ పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకతను పాటించేందుకు జంబ్లింగ్ విధానాన్ని ఇప్పటికే ప్రవేశపెట్టామని మహిళా కళాశాలలకు ఇందులో మినహాయింపునిచ్చామని జేఎన్‌టీయూకే వైస్ చాన్సలర్ వీఎస్ఎస్.కుమార్ వెల్లడించారు.గురువారం వర్సిటీ సెనేట్ హాల్లో విలేకర్ల సమావేశం ఏర్పాటుచేసి కొన్ని ముఖ్య అంశాలపై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలుగా ఉండే కళాశాలలు 25కిలోమీటర్ల పరిధిలో లేకపోతే వాటికి జంబ్లింగ్‌లో మినహాయింపును ఇస్తున్నామన్నారు.జెఎన్‌టీయుకె కాకినాడ విశ్వవిద్యాలయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎక్కువగా వివరించారు.తన హయాంలో రెండు సార్లు (2015, 2018) స్నాతకోత్సవ వేడుకలను నిర్వహించానన్నారు.జాతీయ స్థాయిలో ఉపకులపతుల సమావేశం నిర్వహించి సాంకేతిక విద్యలో తీసుకురావాల్సిన విప్లవాత్మక మార్పులపై చర్చించామన్నారు.అధ్యాపకుల కొరతను అధిగమించుటకై మ్యాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులను జెఎన్‌టీయుకె మరియు అనుబంధ కళాశాలల్లో దిగ్విజయంగా నిర్వహిస్తున్నామన్నారు.ముఖ్యంగా పిహెచ్‌డి ప్రవేశాలను నిబంధనలకు అనుగుణంగా కఠినతరమైన విధివిధానాలతో రూపొందించామన్నారు. అంతేకాకుండా సిఫార్సులకు తావు లేకుండా అర్హత పొందిన అభ్యర్థులకే ప్రవేశాలు కల్పించామని, థీసిస్‌ను అతి గోప్యంగా వంపించి మూల్యాంకనం జరిపిస్తున్నామన్నారు. డైరెక్టరేట్ ఆఫ్ అకడమిక్స్&ప్లానింగ్(డిఏపి)విభాగం రూపొందించిన యాప్‌ను అనుబంధ కళాశాలల అధ్యాపకుల వివరాలను, పాన్, ఆధార్ కార్డుతో సహా నమోదు చేసేందుకు వినియోగిస్తున్నామన్నారు.దీని వలన ఫ్యాకల్టీల బయోడాటా మొత్తం నిక్షిప్తం అవుతుందనితద్వారా వారి వివరాలు వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకురాగలిగామన్నారు. ర్యాటిఫికేషన్‌ను ఒక పద్ధతి ప్రకారం నిర్వహించి అసిస్టెంట్ ప్రొఫెసర్లకు, అసోసియేట్ ప్రొఫెసర్లకు పదోన్నతులు కల్పిస్తున్నామన్నారు. ఈనెల 17న గుంటూరు జిల్లా కోటప్పకొండ సమీపంలో జెఎన్‌టీయుకె నరసారావుపేట కళాశాల నూతన భవనాలకు శంఖుస్థాపన

జరిగిందన్నారు.దీనికై ప్రభుత్వం 85.94ఎకరాల స్థలం కేటాయించిందన్నారు.వచ్చే జూన్,జూలై మాసాలకు తృతీయ సంవత్సరం బీటెక్ విద్యార్థులను నూతన భవనాలలోకి తరలిస్తామన్నారు.కొత్తగా అగ్రికల్చర్ ఇంజనీరింగ్, టెక్స్‌టైల్ ఇంజనీరింగ్ కోర్సులను, ప్రవేశపెట్టబోతున్నామన్నారు. అంతేగాకుండా పోలీస్ రిక్రూట్‌మెంట్, ఎన్టీఆర్ విద్యోన్నతి, ఏపి ట్రాన్స్‌కో, ఏపి జెన్‌కో మొదలగు పోటీ పరీక్షలను కూడా సమర్థవంతంగా నిర్వహించామన్నారు.జెఎన్‌టీయుకెలో ప్రతీ ప్రయోగశాలలోను సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలను పెంచామన్నారు.విద్యార్థులు చేరని కొన్ని కోర్సులను మూసివేస్తున్నామని, ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు రెండు సబ్జెక్ట్‌లలో మాత్రమే విద్యార్థులకు ఏడు లేదా ఎనిమిది గ్రేస్ మార్కులను కేటాయిస్తున్నామన్నారు. విదేశీ విశ్వవిద్యాలయాలతో అనుసంధానమై నిర్వహిస్తున్న ఐఐఎండిపి కోర్సుల స్ట్రక్చర్‌ను మార్చి (3+1+2) వారికి బీటెక్ మరియు ఎంటెక్ డిగ్రీలను ప్రదానం చేస్తున్నామని, దీని ద్వారా విద్యార్థులు భారతదేశంలోని ఏ పోటీ పరీక్షకైనా అర్హులవుతారని స్పష్టం చేశారు.కార్యక్రమంలో రెక్టార్ కె.పూర్ణానందం, రిజిస్ట్రార్ వివి.సుబ్బారావు, ఓఎస్‌డి కెవి.రమణ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ & చీఫ్ ఇంజనీర్ వి.రవీంద్ర, ఆర్&డి డైరెక్టర్ మరియు పిఆర్ఓ సిహెచ్.సాయిబాబు, డిఏపి సిహెచ్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.